ప్రజాశక్తి

శుక్రవారం 11 ఆగష్టు 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

నేడు జిల్లా సమగ్రాభివృద్ధిపై చర్చ

ప్రజాశక్తి-బాపట్ల

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ సభ, బాపట్ల జిల్లా సమగ్రాభివృద్ధిపై చర్చా కార్యక్రమం శుక్రవారం బాపట్ల టిటిడి కల్యాణ మండపంలో ప్రజాశక్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ప్రజాశక్తి బాపట్ల డివిజన్ ఇన్‌ఛార్జి డి.రమేష్ బాబు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బాపట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, గౌరవ అతిథులుగా బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి, శాసనమండలి సభ్యులు కెఎస్. లక్ష్మణరావు, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి, బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, విశిష్ట అతిథులుగా టిడిపి బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ, చీరాల పురపాలక సంఘం చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, బాపట్ల పురపాలక సంఘం కమిషనర్ ఎ.భానుప్రతాప్, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎంఎల్‌వి.ప్రసాదరావు, సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు, సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, బాపట్ల ఎఎంసి చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, ఎపిపిపిఎస్ఎ బాపట్ల డివిజన్ అధ్యక్షులు ఆదెళ్ల విజయ్‌కుమార్, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి.సాయిబాబు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజాసంఘాల నాయకులు, అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

రణరంగం

- వార్డు సభ్యుల నామినేషన్ల ఘట్టంలో ఆమంచి, కరణం గ్రూపుల మధ్య ఘర్షణ
- మహిళా కానిస్టేబుల్ తలకు తీవ్రగాయాలు
- ఏఎంసీ మాజీ చైర్మన్ కారు అద్దాలు ధ్వంసం
- రెండు గ్రూపులనూ చెదరగొట్టిన పోలీసులు

ప్రజాశక్తి-వేటపాలెం

వేటపాలెం మండలం, రామన్నపేట పంచాయతీలోని 6, 10 వార్డులకు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నామినేషన్లకు చివరిరోజైన గురువారం ఆమంచి కృష్ణమోహన్, కరణం వెంకటేష్ గ్రూపుల మధ్య నడిరోడ్డుపై ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో అక్కడ బందోబస్తు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో పోలీసులు రెండు గ్రూపులనూ చెదరగొట్టారు. రామన్నపేట పంచాయతీ కార్యాలయం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది.

గత పంచాయతీ ఎన్నికల్లో రామన్నపేట పంచాయతీ, ఆరో వార్డు సభ్యుడిగా ఎన్నికైన ఆమంచి అనుచరుడు చేవూరి సత్యంబాబు, పదో వార్డు సభ్యుడిగా ఎన్నికైన కరణం బలరాం అనుచరుడు గౌరవబత్తిని రామారావు అనారోగ్యంతో గతంలో మృతిచెందారు. ఖాళీగా ఉన్న పంచాయతీ వార్డు స్థానాలకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉప ఎన్నికలలో భాగంగా రామన్నపేట పంచాయతీలో కూడా ఈ రెండు స్థానాలకూ ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. గత మూడు రోజుల నుంచి నామినేషన్ల స్వీకరణ జరుగుతోంది. గురువారం నామినేషన్లకు చివరిరోజు. గురువారం ఉదయం 12 గంటలకు వేటపాలెం ▶ 2లో

గాయపడిన మహిళా కానిస్టేబుల్

ఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్‌పి వకుల్‌జిందాల్

రాళ్ల దాడిలో ధ్వంసమైన కారును పరిశీలిస్తున్న కరణం వెంకటేష్

విద్యార్థికి మాత్ర వేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

తినే ముందు చేతుల పరిశుభ్రత తప్పనిసరి

- కలెక్టర్ దినేష్‌కుమార్
- పిల్లలకు ఆల్బెండోజోల్ మాత్రలు పంపిణీ

▶ మెయిన్ 6లో

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

శ్రద్ధతో చదివితే అత్యుత్తమ ఫలితాలు

ఎమ్మెల్సీ లక్ష్మణరావు

▶ 8లో

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాల ప్రియ పుత్రిక గా..
ఉద్యమాలకు వేదికగా.. సామాజిక బాధ్యతలో భాగమై..
ప్రజల దైనందిక సమస్య లను విశ్లేషిస్తూ..
ప్రతి అక్షరం ప్రజలపక్షంగా నినదిస్తూ....
అక్షర సమరం సాగిస్తున్న ప్రజాశక్తి పత్రిక
43 వసంతాలను పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా
వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ...

టి. ప్రశాంతి
తహసీల్దార్

మరియు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది
సంతమాగులూరు, బాపట్ల జిల్లా.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అక్షర సత్యాలతో.. అభ్యుదయ భావాలతో ...
అనునిత్యం ప్రజల పక్షమై.. ప్రజల గొంతుకకు ...
అక్షర రూపమై ప్రత్యామ్నాయ పత్రిక గా సాగుతున్న
ప్రజాశక్తి కి, విలేకరులకు, సిబ్బంది కి ప్రజాశక్తి
వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు
తెలుపుతూ...

A.కృష్ణ కుమారి
సీడీపీఓ

అరుణాదేవి, సెక్టార్ సూపర్ వైజర్

కె.ఇందిర,
సెక్టార్ సూపర్ వైజర్

ఐసిడిఎస్ - కొరిశపాడు ప్రాజెక్ట్
కొరిశపాడు (మం), బాపట్ల జిల్లా

రణరంగం

(మొదటిపేజీ తరువాయి)

మండల జడ్పీటిసి బండ్ల తిరుమలదేవి భర్త బండ్లబాబు రామన్నపేట పంచాయతీ కార్యాలయంలోని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీస్‌లోకి వెళ్లాడు. అదే సమయంలో అక్కడే ఉన్న చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పిఏ త్రివేణికి, బండ్లబాబుకి వాదన జరిగింది. ఈ సందర్భంగా కరణం గ్రూపు వారు బండ్లబాబుపై దాడికి దిగారు. ఈ దాడిలో ఆయన కంటి వద్ద చిన్న గాయమైంది. సమాచారం అందుకున్న వేటపాలెం ఎస్సై జి.సురేష్ పోలీస్ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. చీరాల రూరల్ సీఐ ఎ.మల్లికార్జునరావు ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ ఐ.కాశీవిశ్వనాథం దగ్గర ఘర్షణకు దారి తీసిన వివరాలు సేకరించారు. అనంతరం ప్రత్యేక బలగాలను రప్పించారు. విషయం తెలుసుకున్న ఆమంచి కృష్ణమోహన్, కరణం వెంకటేష్‌బాబు వేర్వేరుగా వారివారి అనుచరులతో ఆ ప్రాంగణంలోకి వచ్చారు. సాయంత్రం ఐదు గంటల సమయంలో నామినేషన్ల ఘట్టం పూర్తయ్యాక మండలపరిషత్ ప్రాంగణం ఎదురు ఆర్అండ్‌బి రహదారి నడిరోడ్డుపై ఇద్దరి అనుచరులూ రాళ్లు, కర్రలతో మోహరించి ఘర్షణకు దిగారు. ఈ క్రమంలో వేటపాలెం పోలీస్‌స్టేషన్లో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ సునీత తలకు తీవ్ర గాయమైంది. ఏఎంసీ మాజీ చైర్మన్ కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. రెండు గ్రూపులలోని కొందరు వాహనాలు కూడా దెబ్బతిన్నాయి. మహిళా కానిస్టేబుల్‌ను చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈమె తలకు చిన్నపాటి సర్జరీ అవసరమని వైద్యులు తెలిపారు. కానిస్టేబుల్‌ని కరణం వెంకటేష్‌బాబు పరామర్శించారు.

బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ మహేష్ ఘటనాస్థలానికి వచ్చి.. పరిస్థితుల్ని అదుపులోకి తెచ్చారు. చీరాల సబ్‌డివిజన్ పోలీస్ యంత్రాంగంతో పాటు బాపట్ల జిల్లా నుండి దాదాపు 30 మంది ప్రత్యేక బలగాలను రప్పించారు. ఆమంచి కృష్ణమోహన్, కరణం వెంకటేష్‌బాబు గ్రూపుల మధ్య ఏపీఎస్ఆర్టీసీ బస్సుని రోడ్డుకు అడ్డంగా నిలిపివేయించారు. ఆమంచి గ్రూపు వాళ్లు వెళ్తేనే తామూ వెళ్తామంటూ కరణం గ్రూపు వాళ్లు.. కరణం గ్రూపు వాళ్లు వెళ్తేనే తామూ వెళ్తామంటూ ఆమంచి గ్రూపు వాళ్లు పట్టుబట్టారు. పోలీసులకు ఎట్టకేలకు వారిని లాఠీలతో చెదరగొట్టి.. వారిని అక్కడి నుంచి పంపించేశారు. ఘటనాస్థలాన్ని ఎస్‌పి వకుల్‌జిందాల్ పరిశీలించారు.

ఆమంచి హౌస్ అరెస్టు :

ఘర్షణ ఘటపై పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా చేసేందుకు ఆమంచి కృష్ణమోహన్ వస్తుండగా పోలీసులు ఆయన్ను అడ్డుకొని ఆయన్ను హౌస్ అరెస్టు చేశారు.ఆయన ఇంటి వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

యుటిఎఫ్ జండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని దాచూరి రామిరెడ్డి అనసూర్యమ్మ సిఐటియు, యుటిఎఫ్ కార్యాలయంలో గురువారం యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయం వద్ద యుటిఎఫ్ జెండాను జిల్లా నాయకులు జె.కేశవరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి వెంకయ్య, కోటపాటి నారాయణ, ఎస్.సునీల్ కుమార్‌రెడ్డి, వై.రంగయ్య, టి.రామ్మూర్తి, జె.ప్రభాకర్, శ్రీధర్, పి.వి.సుబ్బారావు, ఆర్.అక్కయ్య, బాలకోటయ్య, సి.హెచ్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన పిల్లలతోనే ఉన్నత సమాజం..

ప్రజాశక్తి-టంగుటూరు

ఆరోగ్యకరమైన పిల్లలతోనే ఉన్నత సమాజం సాధ్య మవుతుందని ఎంపిపి పటాపంజుల కోటేశ్వరమ్మ అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా టంగుటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎంజెపి బాలికల గురుకుల పాఠశాలతో పాటు పలు కాలేజీలు, పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులు, చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలను ఆరోగ్య సిబ్బంది మింగించారు. ఈ సందర్భంగా ఎంపిపి కోటేశ్వరమ్మ మాట్లాడుతూ నిలువురుగులు ఉన్న పిల్లలు రక్తహీనత, పోషకాహార లోపంతో బాధపడతారని, మాత్రలు మింగిన పిల్లలు ఎంతో ఆరోగ్యంగా, చురుకుగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు సర్పంచ్ మద్దిరాల మమత, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్ ప్రసాద్ బాబు, సిహెచ్ఓ మాతయ్య, ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సుకన్య, ఎంపీటీసీలు కొమ్ము ప్రభుదాసు, శిఖా నిర్మల, ఎంఎల్ హెచ్ పీ, ఆశా, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ముగిసిన ఉప ఎన్నికల నామినేషన్లు

- పాకలలో 13 మంది సర్పంచ్‌కి నామినేషన్
- శింగరాయకొండ 16వ వార్డుకు 5 నామినేషన్లు
- మూలగుంటపాడు 10వ వార్డుకు 5 నామినేషన్లు



వైసిపి అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న స్వాములమ్మ

ప్రజాశక్తి-శింగరాయకొండ

గ్రామపంచాయతీ ఉపఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఘట్టం గురువారంతో ముగిసింది. శింగరాయకొండ మండలంలోని పాకల గ్రామపంచాయతీకి సర్పంచ్ ఎన్నిక జరగనుంది. ఈ సర్పంచి ఎన్నికోసం 13 మంది నామినేషన్లు దాఖలు చేశారు. వైసిపి నుంచి కొక్కిలిగడ్డ స్వాములమ్మ, గొల్లపోతు గోవర్ధననాయుడు, రవి గొల్ల పోతు రామారావు నామినేషన్ దాఖలు చేశారు. వీరిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి కొక్కిలిగడ్డ స్వాములమ్మనీ ఖరారు చేశారు. అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో రెబల్ అభ్యర్థులు పోటీలో ఉండడంతో అక్కడ ఆందోళన కలిగిస్తుంది. తెలుగుదేశం పార్టీ నుంచి సైకం చంద్రశేఖర్, పిన్ని శ్రీను, చంచేంగారి ముత్యాలు, పాకల శ్రీనివాసులు నామినేషన్లు దాఖలు చేశారు. బిఎస్పీ పార్టీ నుంచి ఆవుల శ్రీను, వాయిల ఈశ్వర్లు నామినేషన్ దాఖలు చేశారు. జనసేన పార్టీ నుంచి సంకే నాగమణి, సంకే నాగరాజులు నామినేషన్లు వేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి పీవీఎస్ ప్రసాద్ 13 మంది సర్పంచి అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని ప్రకటించారు. ఇక శింగరాయకొండ గ్రామపంచాయతీ 16వ వార్డు నెంబర్‌కి ఐదుగురు నామినేషన్ దాఖలు చేశారు. వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ముగ్గురు, జనసేన నుంచి ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే తెలుగుదేశం పార్టీ నుంచి వార్డు నెంబర్‌గా పోటీ చేసేందుకు తెలుగుదేశం నుంచి ఎవరు ముందుకు రాకపోవడం విశేషం. మూలగుంటపాడు 10వ వార్డు నెంబర్‌కు తెలుగుదేశం నుంచి అంబటి శ్రీనివాసరావు, అంబటి సుధాకర్, జనసేన నుంచి పోలిశెట్టి మాధురి, పూసల ప్రమీల నామినేషన్ దాఖలు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి సయ్యద్ అల్తాఫ్ రెండు సెట్లు నామినేషన్ దాఖలు చేశారు. గురువారం జరిగిన ఈ నామినేషన్ ఆ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం, జనసేన, బిఎస్పీ పార్టీల నాయకులు పాకల గ్రామపంచాయతీ సర్పంచ్ నామినేషన్ల కార్యక్రమంలో భారీగా పాల్గొన్నారు.

ఘనంగా కదిరి బాబూరావు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

వైయస్ఆర్‌సీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు జన్మదిన వేడుకలను గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. శీలవారిపల్లెలోని కేబీఆర్ వ్యవసాయ, ఉద్యానవన కళాశాల, కె.వి నర్సయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ హైస్ టు కళాశాలల్లో బాబూరావు జన్మదిన వేడుకలను నిర్వహించారు. మండలంలోని విబైలు ప్రాథమిక పాఠశాలలో జమకాల మాధవరావు ఆధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 70 మంది విద్యార్థులకు ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల డీన్ సున్నా త్రిమూర్తులు, ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, కోయిలంపాడు ఉపసర్పంచ్ తికేనం బాబూరావు, మాజీ ఎంపీటీసీ మునగల వెంకటనారాయణరెడ్డి, ఆయా కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు, కదిరి అభిమానులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

OS NO :154/2019

Between

బిరుదరాజు ప్రవంతి .....వాది

మరియు

దాకా రాజారెడ్డి .... ప్రతివాది

To

దాకా రాజారెడ్డి, తండ్రి వెంకటేశ్వర రెడ్డి వయస్సు 40సంవత్సరాలు హిందూ పందిళ్ళపల్లి గ్రామం వేటపాలెం మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబర్ దావాలో కోర్టు వారు నీకు అనేక పర్యాయములు నోటీసులు పంపుగా నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నావు కావున కోర్టు వారు నీకు నోటీసు నిమిత్తము తేదీ 05-10-2023 కి వాయిదా వేసివున్నారు ఆరోజు ఉదయం 10.30 గంటలకు పై తెలిపిన కోర్టులో నీవు స్వయంగా గాని లేదా నీ ఏజెంట్ ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపు కొనవలెను లేనిచో కోర్టువారు కేసును నీ పరోక్షమున తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మేకల రామమూర్తి
పెళ్ళూరి రామకృష్ణ
అడ్వకేట్స్, ఒంగోలు

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD

O.S.NO.2227 OF 2022

Between:

Union Bank Of India (e/w. Andhra Bank merged in UBI), Credit Card Division, Head Office,\ Koti, Hyderabad, represented by the Senior Manager (Law)

..Plaintiff

And

Sri Somineni Mallikharjuna, S/o. Somineni Malakondaiah, aged about 38 years, Pccc; Sole Proprietor, Hatsun Agro Ltd.,D. No.7-7-1, VIP Road, Lawyerpeta, Ongole- 523 001, R/o. #10-32, Valetivaripalem, Uppalapadu-523116, AP.

...Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.1,45,018-83Ps. (Rupees One lakh forty five thousand eighteen and paise eighty three only) together with subsequent interest @ 2.95% per month compounded monthly and service charges from date of suit till realisation and costs and the same stands posted to 18-08-2023 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad-500 036

HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT, ONGOLE.

DISPUTE NO : 84 OF 2022

Between
M/s Sri Sai Anjana Chit Funds India Pvt Ltd. Represented by its Foreman/Branch Manager, Ongole ....Disputent

Versus

Garlapati Dayavathi & 5 others ......Opponents

To
Opp1) Garlapati Dayavathi,
W/O T. Prabhakara Rao, aged about 48 years, House wife, R/O D.No 03-02-02. Vital Nager, Chirala, Prakasam Dt.
Opp6) Dokka Kondaiah,
S/O Ramaswami, aged about 54 years, Employee, R/O D.No 02-25-34, Vitala Nager, Perala-Chirala, Prakasam Dt.

పై నెంబరు దావా యందు నీకు chit Registrar గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున chit Registrar గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు పై నెంబర్ దావా మీయొక్క హాజరు నిమిత్తమై తేదీ 16-08-2023నకు వాయిదా అయి యున్నది కనుక ఆరోజు ఉదయం 10.30 నిమి.లకు మీరు స్వయంగా వచ్చి chit Registrar గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏవైనా ఉన్న యెడల వ్రాత పూర్వకముగా తెలియజేయవలెను లేని యెడల నీకు పరోక్షంగా తీర్మానించేయబడును అని తెలియజేయడమైనది

Order by
Deputy Registrar of Chits Ongole.

HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE.

DISPUTE NO : 79 OF 2022

Between
M/s Sri Sai Anjana Chit Funds India Pvt Ltd. Represented by its Foreman/Branch Manager, Ongole ....Disputent

Versus

Kalvakuntla Vinod Kumar & 4 others ......Opponents

To
OPP 1)Kalvakuntla Vinod Kumar,
S/O Isac aged about 42 Years, Occ- Work Inspector in Ongole Municipality, Ongole. R/0 D.No 07-225, Soniya gandhi Nager Ist Line, Ongole.
Opp2) Murari Venkata Rao,
S/O Syamma, aged about 45 Years, Occ-Gand colli in Ongole Municipality Office, Ongole. R/0 06-432, Venkateswara Colony, Ongole.
OPP3)Vesapogu David, S/0 Jacob, aged about 60 years, Occ- Head Constable in Taluka Police Station, Ongole. R/0 D.No K-51, A R Police Quarters, Kurnool Road, Ongole.

పై నెంబరు దావా యందు నీకు chit Registrar గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున chit Registrar గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు పై నెంబర్ దావా మీయొక్క హాజరు నిమిత్తమై తేదీ 16-08-2023 నకు వాయిదా అయి యున్నది కనుక ఆరోజు ఉదయం 10 .30 నిమి.లకుమీరు స్వయంగా వచ్చి chit Registrar గారి ఎదుట మీయొక్క ఆక్షేపణలు ఏవైనా ఉన్న యెడల వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను లేని యెడల నీకు పరోక్షంగాతీర్మానం చేయబడును అని తెలియజేయడమైనది

Order by
Deputy Registrar of Chits Ongole.

నోటీసు

ప్రకాశం జిల్లా 8 వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో,ఒంగోలు

OS NO.68/2021

Between

కర్స రామమోహనరావు .....వాది

మరియు

దగ్గుబాటి శ్రీనివాసరావు
మరియు ఇతరులు .....ప్రతివాదులు

To
D5
కొల్లా రఘుబాబు
తండ్రి not known, నివాసం యజ్ఞశాంపేట, కారంచేడు గ్రామం, మరియు మండలం, ప్రకాశం జిల్లా **ప్రస్తుతం:** బాపట్ల జిల్లా.

పై నెంబరు దావాలో మీకు నోటీసు నిమిత్తం ఎన్నిసార్లు సమన్లు పంపిననూ మీరు ముట్టనందున పై కోర్టు వారి ఆదేశాల మేరకు ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసు పంపడమైనది సదరు కేసు వాయిదా మీ హాజరు నిమిత్తం తేది 18-08-2023 కి వేసినారు ఆ రోజున ఉదయం 10:30 కి మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. మీరు వాయిదాకు హాజరుకాకున్న దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది 18.08.2023

ఇట్లు
యన్.శ్రీనివాస్ ప్రసాద్
ఆర్.రమేష్‌కుమార్
బి.అలేఖ్య,
అడ్వకేట్స్
గడియారం వారి వీధి
కోర్టు సెంటర్, ఒంగోలు

ఈకేవైసీని వెంటనే పూర్తి చేయాలి

బీసీ కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఈకేవైసిని వెంటనే పూర్తి చేయాలని బిసి కార్పొరేషన్ ఈడి ఎం వెంకటేశ్వరరావు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ల అధికారులను ఆదేశించారు. స్థానిక బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో అన్నీ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్‌ల అధికారులతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న చేదోడు, ఈబీసీ నేస్తం, కాపు నేస్తం, విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మఒడి, మత్స్యకార భరోసా, వైఎస్ఆర్ బీమా, నేతన్న నేస్తం, వాహనమిత్ర, కళ్యాణమస్తు, షాదీ తోఫా లాంటి పథకాలకు సంబంధించి ఇప్పటి వరకు

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న బిసి కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు

90శాతం ఈకేవైసి పూర్తి అయ్యిందని తెలిపారు. మిగిలిన ఈకేవైసి అప్‌డేషన్ మూడు రోజుల్లో పూర్తి చేయాలని, అర్హులైన వారందరికీ ఆయా పథకాలు అందేలా చూడాలని సూచించారు. ఈకేవైసి అప్‌డేషన్ చేయడంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్‌లను సంప్రదించాని చెప్పారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? లేదా..? అనే విషయంపై ప్రతి నెలా సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి అర్జున్‌నాయక్, ఎస్టీ కార్పొరేషన్ ఈడి ధనలక్ష్మి, మత్స్యశాఖ జెడి చంద్రశేఖర్, హ్యాండ్‌లూమ్స్ ఏడి ఉదయ్‌కుమార్, జిఎస్‌డబ్ల్యుఎస్ ఆఫీసర్ ఉషారాణి, డిటీసి సుశీల తదితరులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ఉపాధ్యాయులను భయపెట్టే ధోరణి మానుకోవాలి

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

యుటిఎఫ్ సంఘం 50వ ఆవిర్భావ దినో త్సవం సందర్భంగా గుంటూ రు, కృష్ణా జిల్లాల ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు గురువారం బల్లికురవలో మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన పతాకావిష్కరణలో పాల్గొన్నా రు. అనంతరం యుటిఎఫ్ సంఘం కార్యకర్తల కు, సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా శాఖ అధ్యక్షులు జె వినయ్ కుమార్ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా యుటిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మీడియాతో మాట్లాడుతూ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్, అధికారులు, ఉపాధ్యాయుల పట్ల వ్యవహరిస్తున్న తీరు భయపెట్టే ధోరణి మారాలని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క డిఎస్సీ కూడా వేయలేదని, 5 లక్షల మంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారని, అన్ని మేనేజిమెంట్‌లకు కలిపి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కటాఫ్ మరియు 5 సంవత్సరాల సర్వీస్ నిబంధనతో పనిలేకుండా రాష్ట్ర విభజన నాటికి ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని కోరారు. 1998 డిఎస్సీలో మిగిలిన క్వాలిఫైడ్ అభ్యర్థు లందరినీ మినిమం టైమ్ స్కేల్ (ఎంటిఎస్) ఉపాధ్యాయులుగా తీసుకోవాలని అన్నారు. కేజీబివీలో పనిచేసే సిఆర్‌టిలందరికీ ఎంటిఎస్ అమలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షలో పనిచేసే వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి జడ వినయ్ కుమార్, శ్రీనివాసరావు, పాలపర్తి రామాంజనేయులు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, ధూళిపాళ్ల శేషగిరిరావు, చంటి శ్రీనివాసరెడ్డి, గాలం వీరాంజనేయులు, అచ్యుత్ మోహన్, దాసరి వెంకటేశ్వర్లు, కొప్పెరపాడు జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు పురంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఫెడరేషన్ జెండాను ఆవిష్కరిస్తున్న యూటిఎఫ్ నాయకులు

ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-చీమకుర్తి

యూటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. గురువారం స్థానిక దాచూరి రామిరెడ్డి భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ హక్కులు, బాధ్యతలు రెండూ యూటిఎఫ్‌కు రెండు కళ్లులాంటివన్నారు. ఎందరో పోరాటాల ఫలితంగా నేడు ఉపాధ్యాయులకు సమోన్నత స్థానం వచ్చిందన్నారు. విద్యారంగ అభివృద్ధికి ప్రతి యూటిఎఫ్ కార్యకర్త ప్రయత్నించాలన్నారు. కార్యక్రమంలో యూటిఎఫ్ మండల అధ్యక్ష కార్యకర్తలు ఎస్‌కె అక్బర్, చలువాది శ్రీనివాసరావు, కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు నల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్‌కె శిలార్, చాట్ల శ్రీను, చల్లా శ్రీను, ఎ వీరారెడ్డి, నాగార్జున, ఎన్ పీరుసాహెబ్, కోదాటి ఆంజనేయులు, బి వసంతరావు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న అధికారులు

రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

స్థానిక 37,39 డివిజన్ పరిధిలోని సమతానగర్, సోనియాగాంధీ కాలనీలలోని పలు ప్రాంతాల్లో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు గురువారం శంకుస్థాపన చేశారు. తరువాత ప్రగతినగర్, మర్రిచెట్టు కాలనీలలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణాలలో నాణ్యత ప్రామాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో 37వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి వేణుగోపాల్, 39వ డివిజన్ కార్పొరేటర్ గోలి లక్ష్మీ కోటేశ్వరమ్మ, కార్పొరేషన్ ఇంజినీర్ కె మాల్యాద్రి, డిఈ గణపతి, ఎఈ చంద్రశేఖర్, అంజిరెడ్డి, వైసిపి నాయకులు గోలి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా ఉన్న మురుగు కాలువ

పారిశుధ్య నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

మండలంలోని డీజీ పేట గ్రామంలో పారిశుధ్యం నిర్వహణలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. డిజి పేట ఎస్సీ కాలనీలో పారిశుధ్యం గురించి పట్టించుకోకపోవడంతో పలు ప్రాంతాలు మురుగుతో నిండి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి. దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా సర్పంచ్ నివాసం ఉన్న వీధిలో మురుగు నీరు నిత్యం ప్రవహిస్తూ ప్రధాన రహదారిపైకి వస్తున్నాయి. దీంతో ప్రధాన ఆర్‌అండ్‌బి రహదారి గుంతలమయమై వాహనదారులు అవస్థలు పడుతున్నారు. మురుగు నీటితో కూడిన వ్యర్థాలు గృహాల సమీపంలో నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతూ దోమల వుత్పతి కేంద్రాలుగా తయారయ్యాయి. దోమల కారణంగా వ్యాధులు ప్రబలుతాయేమోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, డ్రైడే ఫ్రైడే పేరుతో పారిశుధ్యం మెరుగుపరచాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసినా అధికారులు నిర్లక్ష్యం చేయడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కనిపించకుండా పోయిన మత్స్యకారుడు క్షేమం

ప్రజాశక్తి-టంగుటూరు



పోలయ్యను బోటులో ఎక్కించుకుని తీసుకు వస్తున్న మత్స్యకారులు

పాలేరు నదిలోకి వేటకు వెళ్లి కనిపించకుండా పోయిన టంగుటూరు మండలం అనంతవరం పంచాయతీ తాళ్లపాలెం గ్రామానికి చెందిన మత్స్యకారుడు పోలయ్య క్షేమంగానే బయట పడడంతో మత్స్యకారులు ఊపిరి పీల్చుకున్నారు. రోజు వారీ వేటలో భాగంగా బుధవారం సాయంత్రం పాలేరు నదిలోకి వేటకు వెళ్లిన తాళ్లపాలెం మత్స్యకారుడు పోలయ్య గురువారం సాయంత్రం వరకూ కనిపించకపోవడంతో గ్రామానికి చెందిన మత్స్యకారులు ఆందోళన చెంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గ్రామానికే చెందిన కొందరు పాలేరు నదిలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టారు. అయితే పోలయ్య నీటి ఉధృతికి సమీపంలోని చెట్లలోనే సేద తీరుతూ నిద్రపోయాడు. బయటకు రాలేకుండా ఉన్న పోలయ్యను అటుగా గాలిస్తూ వచ్చిన మత్స్యకారులు గుర్తించి బోటులోకి ఎక్కించుకుని గ్రామానికి తీసుకొచ్చారు. క్షేమంగా బయటపడిన మత్స్యకారుడు పోలయ్యను చూసిన గ్రామానికి చెందిన మత్స్యకారులు ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు పోలయ్య క్షేమంగానే ఉన్నట్లు మళ్లీ పోలీసులకు సమాచారం ఇచ్చారు.

సంఘటనా స్థలం

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి-చీమకుర్తి/దరిశి

స్థానిక చీమలమర్రి సెంటర్‌లో ఒంగోలు-కర్నూలు రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. గురువారం దర్శి పట్టణం శివాజీనగర్‌కు చెందిన బత్తుల వెంకటేశ్వర్లు(55) ఒంగోలులో జరుగుతున్న బిజెపి సమావేశానికి హాజరై, తన స్నేహితులతో కలిసి దర్శికి తిరుగు ప్రయాణం అయ్యారు. చీమలమర్రి దగ్గరకు వచ్చేసరికి ఒంగోలు వెళుతున్న లారీ, కారును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బత్తుల వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన ముగ్గురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఒంగోలు ఆసుపత్రికి తరలించారు. స్థానిక ఎస్ఐ రామిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఓటర్ల చేర్పులపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-పొదిలి: 18 సంవత్సరాలు వయసు నిండిన యువతీ యువకులు ఓటర్ల చేర్పులు మార్పులపై అవగాహన పెంచుకోవాలని తహశీల్దారు సిహెచ్ అశోక్ కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక వీరిశెట్టి జూనియర్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 జనవరి నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ సమీప బిఎల్ఓ ద్వారా ఓటరుగా తప్పక నమోదు చేయించుకోవాలన్నారు. ఇప్పటికే ఓటరుగా నమోదు అయిన వారు ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు ఉన్నా వాటిని బిఎల్ఓలను సంప్రదించి అవగాహన కల్పించుకుని సవరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఆర్ఐ కిలారి సుబ్బారావు, కళాశాల డైరెక్టర్ నాగప్రసాద్, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ సైనియులు అంజిరెడ్డికి సన్మానం

దేశ భద్రత మనందరి లక్ష్యం

ప్రజాశక్తి - పంగులూరు

దేశ రక్షణ, దేశ భద్రత మన లక్ష్యంగా ఉండాలని భారత సైన్యంలో పనిచేసిన మిలిటరీ అంజిరెడ్డి అన్నారు. మండలంలోని తూర్పు తక్కెళ్ళపాడు ప్రాథమిక పాఠశాలలో గురువారం జరిగిన నా దేశం- నా మట్టి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నా దేశాన్ని నా దేశం మట్టిని కాపాడుకుంటామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. దేశభద్రత కోసం సైన్యం అహర్నిశలు పనిచేస్తుందని అన్నారు. వాళ్లు కాపలా కాయటం వల్లనే మనమంతా హాయిగా నిద్ర పోతున్నామని అన్నారు. అలాంటి సైన్యంలో పనిచేయటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు అంజిరెడ్డి తెలిపారు. అనంతరం అంజిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ2 జి వీరాంజనేయులు, పంచాయతీ సెక్రెటరీ, ఉపాధ్యాయులు, సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపి మోపిదేవి

సచివాలయాన్ని ప్రారంభించిన మోపిదేవి

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని మోర్లవారిపాలెంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పరిపాలన విధానాన్ని సిఎం వైఎస్ జగన్ అమలులోకి తీసుకొచ్చారని అన్నారు. ప్రజలకు పారదర్శకంగా పాలన అందించడానికి సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు. పేద ప్రజలకు అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. గ్రామంలో చేసిన అభివృద్ధిని గుర్తించుకుని రానున్న రోజుల్లో ప్రభుత్వాని అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ లక్ష్మీ సోమశేఖర్, పంచాయతీ ప్రెసిడెంట్ ఫోరం మండల అధ్యక్షులు ఎం అంజయ్య, రేపల్లె కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, ప్రభుత్వ వైద్యశాల డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పూర్ణానంద, ఎంపీటీసీలు పాల్గొన్నారు.ద

వైభవంగా ఆకు పూజ

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ క్షేత్రములో కొలువైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామికి గురువారం లక్ష తమలపాకులతో అత్యంత వైభవోపేతంగా ఆకుపూజ నిర్వహించారు. ప్రాతఃకాల సుప్రభాతం గోపూజ, బిందెతీర్థం అనంతరం స్వామికి అభిషేకం చేశారు. అలంకరణ అనంతరం వేదపండితులు, అర్చకులు ఉభయ దాతలు వేదస్వస్తి మంగళవాంఇద్యాలతో ఆలయ ప్రదక్షిణ, వినాయక స్వామికి, సుబ్రహ్మణ్య స్వామికి, జీవధ్వజ ఉద్ధ్వవాహనానికి నారికేళఫల సమర్పణ చేశారు. గణపతి పూజ, ఋత్విక్వరుణ అనంతరం 11 ఆవృత్తములుగా లక్ష తమలపాకులతో పూజ చేశారు. స్వామివారికి మహానివేదన, పంచహారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలు మార్నింగ్ స్టార్ ట్రావెల్స్ పొణకల శ్రీనివాసరావు, గుంటూరు పట్టణానికి చెందిన కుటుంబ సభ్యులకు దేవస్థానం అర్చకులు ఉభయదాతలను, భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

తమలపాకులతో హనుమాన్‌కు అలంకరణ

ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - చీరాల

ఉపాధ్యాయ సమస్యలపై, విద్యావ్యవస్థ పరిరక్షణకై నిరంతరం పోరాటం చేస్తూ సామాజిక స్పృహ కల్గిన ఎపి యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ జానీబాషా అధ్యక్షత వహించగా సీనియర్ నాయకులు కె వీరాంజనేయులు, గవిని నాగేశ్వరావు పతాకావిష్కరణ చేశారు. యుటిఎఫ్ అనేక పోరాటాలు ద్వారా సాధించుకున్న హక్కులను ప్రస్తుత ప్రభుత్వ విధానాలతో కాలరాస్తున్నాయని అన్నారు. ఉపాధ్యాయ హక్కులను ఐక్య ఉద్యమాలతో నిలుపుకోవాలని కోరారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రా రామారావు మాట్లాడుతూ జీవో నెంబర్ 117 ద్వారా పాఠశాలల విలీనం పేరుతో మూతవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు బండి భిక్షలుబాబు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 117ను వ్యతిరేకిస్తూ ఈ నెల 12న చేపట్టిన ఫ్యాప్టో ఉద్యమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఉపాధ్యాయుల ఆందోళనలను అర్థం చేసుకుని ప్రభుత్వం తక్షణమే విద్యేతర కార్యక్రమాలను ఉపసంహరించాలని కోరారు. యాప్‌ల భారాన్ని తగ్గించాలన్నారు. జీతాలు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో ముందుండే యుటీఎఫ్ పట్ల ఉపాధ్యాయుల నమ్మకం మరింత చూరగొనేలా కృషిచేస్తామని అన్నారు. దాచూరి రామిరెడ్డి, అప్పారి వెంకటస్వామి ఆశయాల సాధనకు కృషి చేస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎయిడెడ్ కన్వీనర్ కుర్రా శ్రీనివాసరావు, యూటీఎఫ్ పట్టణ నాయకులు వెలుగొండారెడ్డి, ఎస్వి సుబ్బారెడ్డి, ఎన్ రాజేష్, సయ్యద్ జానీభాషా, బి పిచ్చయ్య, మండల నాయకులు ఎం శ్రీనివాసరావు, నాగ మల్లేశ్వరరావు, కేశవస్వామీ పాల్గొన్నారు.

చీరాలలో యుటిఎఫ్ జెండా ఆవిష్కరణ

నిజాంపట్నం : ఉపాధ్యాయ సమస్యల తోపాటు సామాజిక సేవలోను యూటీఎఫ్ ముందు ఉంటుందని యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్య అన్నారు. యూటీఎఫ్ 50ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. యుటిఎఫ్ మండల అధ్యక్షులు దబ్బకూటి హరిబాబు యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇద్దరు బాల కార్మికులకు పలకలు, నోటు పుస్తకాలు, పెన్సిల్స్, సబ్బులు, తినుబండారాలు అందజేశారు. వారి చదువుల అవసరాలు తీరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో

భట్టిప్రోలు : యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యూటీఎఫ్ కార్యాలయం వద్ద యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరావు, సురేష్ కుమార్ యుటిఎఫ్ జెండా అవిష్కరించారు.

కర్లపాలెం : ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని యుటిఎఫ్ కర్లపాలెం సీనియర్ ప్రతినిధి రామినేని రమేష్ కోరారు. యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి వైవి నారాయణ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ ప్రతినిధులు సిహెచ్ ప్రభాకర్, ఈ పోలీసురావు, బి భానుప్రకాష్, సిహెచ్ అజయ్ కుమార్, బి శ్రీనివాసరావు, జె డేవిడ్, బి రాజేష్, మురళీకృష్ణ, సతీష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు ఇస్తున్న యుటిఎఫ్

ఎస్‌పి వకుల్‌జిందాల్‌కు అభినందనలు

- రేపల్లె అత్యాచార కేసులో నిందితులకు శిక్షలు
- తక్కువ వ్యవధిలో శిక్షలు పడేలా ఎస్‌పి కృషి
- అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రశంసలు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

సంచలనం కలిగించిన రేపల్లెలో జరిగిన అత్యాచార ఘటనలో నిందితులకు న్యాయస్థానం 20సంవత్సరాల జైలు శిక్ష విధించడం విధితమే. అయితే కేసు నమోదైనప్పటి నుండి నిందితులకు శిక్ష పడే వరకు పట్టు వదలని విక్రమార్కుడిలా నిరంతర కృషితో కేసు దర్యాప్తును స్వయంగా పర్యవేక్షించి, ట్రయిల్ మోనిటరింగ్ చేసిన బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్‌ను పోలీస్ ప్రధాన కార్యాలయంలో పలువురు అధికారులు, ప్రజాసంఘాల నేతలు గురువారం కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఇలాంటి తీర్పులు నేరాలకు పాల్పడే వాల్లకు గుణపాఠం కావాలని పేర్కొన్నారు. జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఏ శ్రీనివాస్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ బాల మురళి కృష్ణ, బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ పి కృష్ణయ్య ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. సమాజంలో మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారికి ఈ శిక్ష సరైన గుణపాఠమని పేర్కొన్నారు.

ఎస్‌పి జిందాల్‌ను అభినందిస్తున్న అధికారులు

కానిస్టేబుల్‌కు వెంకటేష్ పరామర్శ

ప్రజాశక్తి-చీరాల

కానిస్టేబుల్ సునీతను వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ పరామర్శించారు. రామన్నపేట పంచాయతీ వార్డు సభ్యుల నామినేషన్ల సందర్భంగా జరిగిన ఘర్షణలో మహిళా కానిస్టేబుల్‌కు రాయి తగిలి తీవ్రగాయమైంది. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతున్న ఆమెను వెంకటేష్ పరామర్శించారు. డాక్టర్ విజయకుమార్‌ను అడిగి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

కానిస్టేబుల్ సునీతను పరామర్శిస్తున్న వెంకటేష్

చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక ఉర చెరువును రూ.6కోట్ల నిధులతో అభివృద్ధి చేసి పట్టణానికి ల్యాండ్ మార్క్‌గా, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని వైసిపి ఇన్చార్జ్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా ఉర చెరువు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి డాక్టర్ గరటయ్య హయాంలో ఈ చెరువు అభివృద్ధి కోసం ప్రయత్నం చేశారని అన్నారు. 20ఏళ్ల తర్వాత తిరిగి తానే ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని స్వీకరించటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ ఎస్తేరమ్మ, కౌన్సిలర్ కోటేశ్వరరావు, సందిరెడ్డి రమేష్, ఊడత్తు సురేషు, కమిషనర్ పాల్గొన్నారు.

చంద్రబాబుపై అక్రమ కేసులకు ఖండన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబుపై పోలీసులు అక్రమ కేసులు బనాయించటం ఏమిటని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తునుగుంట్ల సాయిబాబా పేర్కొన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రాజెక్టుల విధ్వంసం జరిగిందని అన్నారు. అన్నమయ్య జిల్లాలో చంద్ర బాబుపై రాళ్లు రువ్విన వైసిపి రౌడీ మూకలను వదిలేసి చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టడం సిఎం జగన్ అక్రమాలకు పరాకాష్టని అన్నారు. ఈ ఘటనపై సిబిఐతో విచారణ జరపాలని కోరారు. సమావేశంలో టిడిపి నాయకులు కుక్కల వెంకటేశ్వర రావు, అధిన బసవపున్నయ్య, బట్టు మల్లిఖార్జునరావు, సిరాజుద్దీన్, జయశీలరావు, కరుణ శ్రీనివాసరావు ఉన్నారు.

పర్చూరులో ర్యాలి చేస్తున్న గిరిజనులు

పర్చూరు : చంద్రబాబు పాలనలో గిరిజనులకు మేలు జరిగిందని బాపట్ల జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీనివాసరావు అన్నారు. గిరిపుత్రులపై జరుగుతున్న దాడులకు నిరసనగా పర్చూరులో ర్యాలీలో నిర్వహించారు. ఒంగోలులో నవీన్ అనే గిరిజనుడిపై మూత్ర విసర్జన చేయడం అత్యంత దారుణమైన ఘటన అన్నారు. గిరిజనులకు మంచి రోజులు రావాలంటే మళ్ళీ టీడీపీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు.

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎంపీ మోపిదేవి

ప్రజాశక్తి - నగరం

సంక్షేమమే జగనన్న ప్రభుత్వం ధ్యేయమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. మండలంలోని సిరిపూడిలో గురువారం గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వివరించడం, ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్ నూటికి నూరు శాతం నెరవేర్చారని అన్నారు. అన్నివర్గాల ప్రజల ఆర్థిక స్వాలంబన సాధించేవిధంగా సుపరిపాలన సాగిస్తూ జగనన్న ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సాధించారని కొనియాడారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే నగదు జమ చేస్తూ పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అర్హత ఉండి పథకాలు అందని వాళ్లు ఉంటే అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని చెప్పారు. సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతల శ్రీ కృష్ణయ్య పాల్గొన్నారు.

గడప గడపకు కార్యక్రమంలో ఎంపి మోపిదేవి

వాడిపోతూ..వాలిపోతూ..

- వర్షాభావంతో
ముడుచుకుంటున్న పత్తి మొక్కలు
- పంటను ఆశించిన తెల్ల,పచ్చ దోమలు
- ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో దాదాపు 25 వేల హెక్టార్లలో సాగు చేసిన పత్తి దెబ్బతింటోంది. గతేడాది క్వింటా రూ.15 వేల ధర పలకడంతో రైతులు పత్తి సాగుకు ముందుకొచ్చారు. ఎకరానికి రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు చెల్లించి పొలం కౌలుకు తీసుకున్నారు. పంట విత్తి నెల రోజులు గడిచినా వర్షం పడకపోవడంతో మొక్కల్లో ఎదుగుదల లోపించింది. ఇప్పటికే పచ్చదోమ, తెల్లదోమ సోకి పత్తి మొక్క ఆకులు ముడుచుకుపోతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే దుక్కి దున్నేందుకు ట్రాక్టర్, ఎద్దుల వ్యవసాయం, విత్తనాలు, కూలీ ఖర్చులు రూ. 15వేల వరకూ పెట్టుబడి నష్టపోతామని రైతులు తీవ్ర ఆవే దన వ్యక్తం చేస్తున్నారు.

వాడిన పత్తి మొక్క

ఆగస్టులోనూ భానుడి భగభగలు

జిల్లాలో పగలు భానుడి భగభగలు వేసవిని తలపిస్తున్నాయి. వర్షాలు ఆలస్యం కావడంతో జూన్‌లో పత్తి సాగు చేయాల్సినప్పటికీ వర్షపు జల్లులు కురవడంతో జులై చివరి వరకూ రైతులు పత్తి విత్తనాలు నాటుతూనే ఉన్నారు. ప్రస్తుతం పూర్తి వర్షాభావ పరిస్థితులు కనిపిస్తున్నాయి. రోజుల వ్యవధిలో ఉన్న మొక్కల ఆకులు ఎండిపోతున్నాయి. నెల రోజుల వ్యవధిలో ఉన్న పత్తి మొక్కల ఆకులు ఎండకు వడపడి మొక్క ఎదుగుదల లేకపోయింది. బెట్టకు వచ్చిన పంటలో తెల్లదోమ, పచ్చదోమ ఆశించి ఆకుల్లోని రసాన్ని పీల్చేస్తున్నాయి. రోజు రోజుకూ పంటలో మార్పు కనిపిస్తోంది. మొక్కకు తేమ అందించకపోతే పరిస్థితి ఉధృతంగా మారి పచ్చదోమ, తెల్లదోమ ప్రభావం పెరిగి ఆకులు ఎండి మొక్కలు దెబ్బతింటున్నట్లు రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

వర్షాభావంతో ఎండిపోతున్న పత్తి మొక్కలు

వర్షం పడకుంటే నష్టమే

బాష్యం లక్ష్మీరెడ్డి, రైతు, మురారిపల్లి

ఐదు ఎకరాల్లో పత్తి సాగు చేశా. విత్తనాలు నాటి నెల రోజులు అవుతోంది. వాన కురవక పోవడంతో పంట బెట్టకు వచ్చింది. పచ్చ దోమ, తెల్లదోమ ఆశించింది. మొక్క ఆకులు ముడుచుకు పోతున్నాయి. వర్షం కురవకపోతే మొక్క ఎండిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటి వరకు సగటున ఎకరానికి రూ.15 వేల పెట్టిన పెట్టుబడి పెట్టాం. అంతా నష్టపోవాల్సి వస్తుంది.

ఘనంగా 'శిద్దా' జన్మదిన వేడుకలు

- భారీగా తరలి వచ్చిన అభిమానులు
- సేవా కార్యక్రమాలతో సంతృప్తి : శిద్దా

ప్రజాశక్తి-చీమకుర్తి

మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక హరిహరక్షేత్రంలో గోల్డెన్ గ్రానైట్ జనరల్ మేనేజర్ గిరిబాబు ఆధ్వర్యంలో శిద్దారాఘవరావు, లక్ష్మిపద్మావతి దంపతులు, రాష్ట్ర చాంబర్ ఆఫ్ కామర్స్ డైరక్టర్ శిద్దా సుధీర్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. దర్శి నియోజకవర్గం,ఒంగోలు, చీమకుర్తి ,జిల్లా నలు మూలల నుంచి భారీ సంఖ్యలో అభిమానులు, నాయకులు, ఆర్యవైశ్య నాయకులు,వాసవీ మహిళలు తరలి వచ్చి శిద్దా రాఘవరావుకు జన్మదిన శుభాకాంక్షలు తలెఇపారు. అనంతరం చీమకుర్తి మున్సిపాలిటీకి పనిచేస్తున్న 200 మంది పారిశుధ్య కార్మికులకు శిద్దా రాఘవరావు దంపతుల చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. పాటిమీదపాలెం మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.ఒంగోలులోని రిమ్స్ ఆసుపత్రికి 10 వీల్ ఛైర్స్ అందజేశారు. యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు.అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలల్లో ఆనందం, తృప్తి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా కన్వీనర్ జంకె వెంకటరెడ్డి, వాసవీ గ్రానైట్ అధినేత శిద్దా పాండు రంగారావు, శిద్దాపెదబాబు, జ్యోతి ఎక్స్‌పోర్ట్స్ సిఇఒ శివరామ్, మండవ ట్రాన్స్‌పోర్టు అధినేతలు మండవ శ్రీనివాసరావు, మండవ గోపి,యువపారిశ్రామికవేత్తలు బొమ్మిశెట్టి రవికిరణ్, చల్లగండ్ల హనుమంతరావు,గ్రంధి శ్రీహరి, నూకల సురేంద్ర, బల్లికురవ లక్ష్మి గ్రానైట్ మేనేజర్ కృష్ణారావు, లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జవహర్, అధ్యక్ష, కార్యదర్శులు చలువాది బదరీ నారాయణ, చలువాది రమేష్, రోటరీక్లబ్ నాయకులు ముప్పూరి చలమయ్య, మూర్తి, వీరారెడ్డి, గ్రానైట్ యజమానులు నూనెఅనుదీప్, నూనె హేమ సుందరరావు, మండవ శ్రీనివాసరావు, వెంకటరావు, నాయకులు కె. రమణయ్య జి. శ్రీను, ఆలపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు. మాజీమంత్రి శిద్దారాఘవరావు జన్మదిన వేడుకలు ఒంగోలులోని ఆయన నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను శిద్దా రాఘవరావు,లక్ష్మిపద్మావతి, శిద్దా సుధీర్‌కుమార్. శృతి దంపతులు కట్ చేశారు. ఈ సందర్భంగా ఒంగోలు మేయర్ గంగాడ సుజాత,వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, నాయకులు కరణం వెంకటేశ్, సూర్యప్రకాశ్‌రెడ్డి శిద్దాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యాలయంలో శిద్దా రాఘవరావు దంపతులను సంఘ నాయకులు సత్కరించారు. ఈ సందర్భ:గా శిద్దాకు చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకష్ణమూర్తి ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు రావూరి జనార్ధన్ జలదంకి కష్ణమూర్తి కుప్పం ప్రసాదు, దేవకి వెంకటేశ్వర్లు, సిద్ధ నాగేశ్వరరావు, అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ మార వెంక రెడ్డి, పానుగంటి చైతన్య తదితరులు శుభాకాంక్షలు తెలిపారులార్డ్ కృష్ణ బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిద్దా రాఘవరావు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వ్యవస్థాపకులు అద్దంకి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో శిద్దా దంపతులను సన్మానిస్తున్న నాయకులు

శిద్దా కుటుంబానికి సన్మానం

దర్శిలో...

దర్శి : మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు ప్రతినిధి మందాడి సుబ్బారావు, శిద్దా అభిమానులు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి నగర పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. వృద్ధాశ్రమాల్లో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో శిద్దా అభిమానులు బి.సుబ్బారావు, అచ్యుత ప్రకాష్, కొల్లా భాస్కర్, కోట హనుమంతరావు, మునగా సాయి, వెంకట్రావు, డగ్లస్, వలి పాల్గొన్నారు.

దర్శిలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందజేస్తున్న నాయకులు

జిజిహెచ్‌కు వీల్ చైర్స్ బహూకరిస్తున్న శిద్దా రాఘవరావు

ఆర్థిక సాయం అందజేస్తున్న దాతలు

రూ.40వేల ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-కొమరోలు

మండల పరిధిలోని గుండ్రెడ్డి పల్లె గ్రామానికి చెందిన దూదేకుల నరసింహులు ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆయనకు ముగ్గురు సంతానం, రెండవ కుమార్తె దూదేకుల లక్ష్మికి నూజివీడు ట్రిపుల్ ఐటిలో సీటు వచ్చింది. ఈ క్రమంలో గిద్దలూరుకు చెందిన ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు ఖాసింవలిని కలిసి తమ ఆర్థిక ఇబ్బందుల గురించి వివరించారు. తమ కుమార్తె చదువుకు ఆర్థిక సాయాన్ని అందించాలని కోరారు. దీంతో స్పందించిన ఖాసింవలి సంస్థ గ్రూపు సభ్యుల సహకారంతో రూ.40 వేల ఆర్థిక సాయాన్ని గురువారం అందజేశారు. .ఈ కార్యక్రమంలో నేహమతుల్లా, సయ్యద్ షానీషా వలి, దూదేకుల నాగూర్, మహమ్మద్ దస్తగిరి, చిన్న రామయ్య, సుబ్బయ్య, ఓబురాయి సురేష్, సంస్థ సభ్యులు దూదేకుల దస్తగిరి పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

శ్రమజీవుల హక్కుల సాధన కోసం పోరాటమే ఊపిరిగా, అలుపెరగని వీరోచిత పోరాటాలు చేసిన ఆదర్శ కమ్యూనిస్టు, త్యాగధనుడు, స్వాతంత్ర సమరయోధులు, సిపిఐ పూర్వ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీకామ్రేడ్ గుజ్జుల యల్లమందారెడ్డి శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి దేవేండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక కార్యాలయంలో గుజ్జుల యల్లమందారెడ్డి శతజయంతి ఉత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ యల్లమందారెడ్డి ప్రజా సమస్యల కోసం నిరంతరం అలుపెరగని పోరాటాలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చెన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కష్ణ గౌడ్, సిపిఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, నాయకులు మొగిలి వెంకటేశ్వర్లు, యోగయ్య, వెంకట శివయ్య, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

కలెక్టర్‌కు లబ్ధిదారుల వినతి

కలెక్టర్ దినేష్‌కుమార్‌కు వినతి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీ సమీపంలోని ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2 ఏర్పడి 16 సంవత్సరాలు కావచ్చిందని, నేటికీ మౌలిక వసతులు కల్పించలేదని, వెంటనే కల్పించాలని కోరుతూ లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌కు గురువారం విజ్ఞప్తి చేశారు. విద్యుత్ లైన్‌లు ఇటీవలే పూర్తి చేసినట్లు చెప్పారు. తాగునీటి వసతి లేదన్నారు. రహదారులు, మురుగు కాలువలు లేవన్నారు. గృహానికి విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయాలని కోరితే రూ. 5వేలు చెల్లించాలని విద్యుత్ అధికారులు చెబుతున్నారన్నారు. నివాసితులంతా పేదలేనని, జగనన్న కాలనీ గృహాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్ ఇస్తున్నారని, ఇందిరమ్మ కాలనీ వాసులకు కూడా ఉచితంగా విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని కోరారు. కలెక్టర్ దినేష్‌కుమార్‌ను కలిసిన వారిలో ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2 కమిటీ నాయకులు పివి. కృష్ణారావు, బి.కళ్యాణ్‌సింగ్, ఎస్.మస్తాన్‌వలి, డి.రవిప్రకాష్, మండ్లా లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

నులి పురుగుల నివారణ మందులు పంపిణీ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

జిల్లాలోని పలు మండలాల్లో గురువారం విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను మింగించారు. వైద్యాధికారులు, ఎంఇఒలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్థానిక మండల కేంద్రంలోని ఏయే పాఠశాలలో నులిపురుగుల నివారణ మందులను వైద్యాధికారి ఎస్‌పి బాలయ్య మింగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తప్పనిసరిగా నులిపురుగుల మందులను మింగాలన్నారు. తద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు తప్పనిసరిగా నులిపురుగుల మందులను మింగించాలని సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ పాఠశాలలో 79 మంది విద్యార్థులకు మిగించినట్లు వైద్యాధికారి బాలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి డాంగే షరీఫ్, ప్రధానోపాధ్యాయులు గాయం కాశిరెడ్డి, ఉపాధ్యాయులు, ఎస్‌కెజి మస్తాన్, రహీం, సాయి లక్ష్మి, వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎం భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దరిశి మండలం తూర్పు గంగవరంలో విద్యార్థులకు నులిపురుగు ట్యాబ్లెట్లు పంపిణీ చేస్తున్న ఇఓఆర్‌డి, ప్రజాప్రతినిధులు, నాయకులు

శింగరాయకొండ: శింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా గురువారం డాక్టర్ చైతన్య కృష్ణ ద్వారా మండలంలోని కళాశాలలో అంగన్‌వాడీ సెంటర్‌లో ఒకటి నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ టాబ్లెట్లను మింగించారు. 14,992 మంది పిల్లలు లక్ష్యం కాగా 14,529 మంది పిల్లలకు మింగించారు. హ్యాండ్ వాష్ గురించి వివరించారు. నులిపురుగుల వలన రక్తహీనత వస్తుందని, ఆల్బెండజోల్ టాబ్లెట్ల వలన వీటిని నివారించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీధర్, డాక్టర్ ధీరజ్, డాక్టర్ ఉజ్వల, ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్‌అలీ, రాఘవేంద్రరావు, శోభ రాజమ్మ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పిసిపల్లి: మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 4,837 మంది విద్యార్థులకు గురువారం నులిపురుగుల మాత్రలను మింగించినట్లు స్థానిక ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ఎ నాగరాజ్యలక్ష్మి తెలిపారు. 19 సంవత్సరాలలోపు పిల్లలకు ఈ మాత్రలు మింగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పిసిపల్లి జడ్‌పి హైస్కూల్‌లో ఎంఇఓ ఆర్ శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కడుపులో నులిపురుగులు ఉండడం వలన వచ్చే వ్యాధులు, చేతులు పరిశుభ్రంగా లేకపోవడం వలన మట్టి కడుపులోకి పోవడం వలన వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ-1 జి సంజీవి తదితరులు పాల్గొన్నారు.

దరిశి: తాళ్లూరు మండలం తూర్పు గంగవరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఇఒఆర్‌డి కెజిఎస్ రాజు, సర్పంచ్ చాట్ల నాగమణి, ఆశావర్కర్లు నులిపురుగు మాత్రలు పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాశిరెడ్డి పాల్గొన్నారు.

వార్డు మెంబర్‌గా అనూష ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాశక్తి-పిసిపల్లి

మండలంలోని పెదఅలవలపాడు పంచాయతీలో 1వ వార్డు మెంబర్‌గా చెరుకూరి అనూషను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో ఈ వార్డు నుంచి ఎన్నికైన చెరుకూరు ప్రసూన ఎంపిటిసిగా గెలిచి పిసిపల్లి మండల ఉపాధ్యక్షులుగా ఎంపికయ్యారు. దీంతో ఖాళీగా ఉన్న వార్డు మెంబర్‌కు గురువారం ఒక్కరు మాత్రమే నామినేషన్ వేయడంతో ఎన్నిక ఏకగ్రీవమయ్యింది. అనూష భర్త చెరుకూరి సతీష్, మురుగుమ్మి ఎంపిటిసిగా వైసిపి తరపున గెలిచారు. సతీష్ వైసిపిలో మండల స్థాయిలో క్రియాశీల నాయకుడుగా ఉన్నారు. అనూష ఏకగ్రీవం పట్ల వైసిపి మండల యూత్ నాయకులు మేకల మాల్యాద్రి, గృహ సారథు మండల కన్వీనర్ శీలం సుదర్శనం తదితరులు అభినందనలు తెలిపారు. గుంటుపల్లిలో ఖాళీ అయిన 3వ వార్డుకు 8 మంది, పెదఇర్లపాడులోని 4వ వార్డుకు నలుగురు నామినేషన్లు వేసినట్లు సహాయ జిల్లా ఎన్నికల అధికారి, పిసిపల్లి ఎంపిడిఓ కె శ్రీనివాసరెడ్డి తెలిపారు.

మూడు గ్రామాల్లో 'నా భూమి, నా దేశం'

ప్రజాశక్తి-పిసిపల్లి

పెద చెర్లోపల్లి మండలంలో బట్టుపల్లి, వేపగుంపల్లి మరియు చింతగుంపల్లి గ్రామ పంచాయితీలలో 'నా భూమి - నా దేశం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామ పంచాయతీలలో దేశం కోసం జీవితాలను త్యాగం చేసిన వీరులకు, నేలతల్లికి నమస్కరిస్తూ, శిలాఫలకాల ఏర్పాటు, మొక్కలు నాటడం, పంచప్రాణ ప్రతిజ్ఞ, వీరులకు వందనం, జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె శ్రీనివాసరెడ్డి, ఎపిఓ కె సుబ్బారావు, వాలంటీర్ పి నాగార్జున, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉపాధి హామీ సిబ్బంది, వెలుగు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

బెల్లంకొండవారిపాలెంలో పిచ్చిచెట్లను తొలగిస్తున్న మాజీ ఎంపిపి మధుసూదనరెడ్డి, గువ్వల శ్రీనివాసరెడ్డి

రోడ్ల వెంట పిచ్చిచెట్లు తొలగింపు

ప్రజాశక్తి-దరిశి

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డి సొంత నిధులతో తాళ్లూరు మండలం బెల్లంకొండవారిపాలెంలో గ్రామస్తులు, రైతులు కోరిక మేరకు రోడ్ల వెంబడి చెట్లు ప్రొక్లయిన్‌తో తొలగించి గుంతలు పూడ్చారు. ఈ సందర్భంగా మాగుంట రాఘవరెడ్డికి తాళ్ళూరు మాజీ ఎంపిపి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోశం మధుసూదనరెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, నాయకులు గువ్వల శ్రీనివాసరెడ్డి, అంజిరెడ్డి, వార్డు మెంబర్లు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

పండ్ల తోటలపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-దరిశి

మాట్లాడుతున్న శాస్త్రవేత్త ఉష

వ్యవసాయ కళాశాల విద్యార్థులు నర్సరీలు, పండ్ల తోటలపై అవగాహన పెంచుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం విస్తరణ శాస్త్రవేత్త ఎం ఉష అన్నారు. గురువారం స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు నర్సరీలు, పండ్లతోటలను చూపించి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పండ్లతోటలపై దృష్టి పెట్టాలని కోరారు. డ్రాగెన్ ఫ్రూట్స్ యొక్క లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త ఆదిలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తిలోదకాలు

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందని, ప్రభుత్వ తీరుతో సర్పంచ్‌ల వ్యవస్థ నిర్వీర్యమవుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి విమర్శించారు. స్థానిక కలెక్టరేట్ వద్ద గ్రామ పంచాయతీ నిధులు, సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణకై వైసిపి ప్రభుత్వంపై మహా నిరసన కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి అధ్యక్షత వహించారు. సర్పంచ్‌లకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని, సర్పంచ్‌లను అందరినీ కలుపుకొని ముందు కెళతామని అన్నారు. మహా నిరసన కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, మాజీ ఎమ్మెల్యేలు ఈదర హరిబాబు, దారా సాంబయ్య, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పివి కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా పీర్ల ఊరేగింపు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

మండలంలోని డీజే పేటలో పీర్ల ఊరేగింపు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మొహరం వేడుకల్లో భాగంగా మండలంలో డిజిపేటలో ఆదివారం వరకు పీర్ల ఊరేగింపు నిర్వహిస్తున్నారు. ఈ ఊరేగింపులో భాగంగా గురువారం చిన్న సరిగెత్తు కార్యక్రమం చేపట్టారు. ముందుగా పగటి పీరును గుర్రంపై ఊరేగించారు. అనంతరం కాసిం పీరును గ్రామంలో ఊరేగించారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ వేడుకలను తిలకించారు.



మరమ్మతులకు గురైన బోరు

బోరుకు మరమ్మతులు చేయించాలి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్: మండలంలోని కోయిలంపాడు బస్టాండ్ సెంటర్లో ఉన్న బోరింగ్‌కు మరమ్మతులు చేయించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ బోరింగు దాదాపు నాలుగు నెలలుగా మరమ్మతులకు నోచుకోలేదు. ఫలితంగా పరిసర ప్రాంత గృహాల ప్రజలు నీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. బోరింగ్ పరిసర ప్రాంతాల్లోని గృహాల వారికి నీటి సమస్య తీర్చడంతోపాటు, నారాయణస్వామి ఆలయం, కొర్లపాటి అంకాలమ్మ తల్లి ఆలయాలలో పూజలు చేసేందుకు వచ్చే భక్తులకు ఈ బోరింగ్ ఉపయోగంగా ఉండేదని, దీని గురించి పంచాయతీ పాలకులు పట్టించుకోక పోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు గ్రామప్రజలు వాపోయారు. ఈ బోరింగు మరమ్మతులు చేయించాలని సచివాలయంలో విన్నవించినా ఎవరూ పట్టించుకోవడంలేదని, అధికారులు స్పందించి బోరింగ్ బాగు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

వరలక్ష్మమ్మకు 'జంకె' పరామర్శ

ప్రజాశక్తి-పొదిలి

వరలక్ష్మమ్మను పరామర్శిస్తున్న జంకె వెంకటరెడ్డి

గురువారం ఉదయం జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో వాకింగ్ చేస్తూ పాము కాటుకు గురై చికిత్స పొందుతున్న విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయురాలు దోర్నాల ఉడుముల వరలక్ష్మమ్మను వైసిపి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి పరామర్శించారు. స్థానిక ఉడుముల వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమెను మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ జి కోటేశ్వరి శ్రీనివాస్, క్లాస్-1 కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, పలువురు నాయకులు, ఉపాధ్యాయులు ఆమెను పరామర్శించారు.

గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మధుసూదన్

వివక్ష లేని సమాజ నిర్మాణానికి సిఎం కృషి

శాసనసభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్

ప్రజాశక్తి-వెలిగండ్ల

వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని స్థానిక శాసనసభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్ పేర్కొన్నారు. గురువారం 2వ రోజు వెలిగండ్ల మండలం మొగుళ్లూరు పంచాయతీ పరిధిలోని వీరారెడ్డిపల్లి, రెడ్డిపల్లి, మొగులూరుపల్లి గ్రామాలలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. శాసనసభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్ ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా పేదలను గుర్తించి వారి కుటుంబాలను ఆదుకోవటానికి అనేక కార్యక్రమాలను ప్రభుత్వ నిర్వహిస్తోందని అన్నారు. పేద కుటుంబాలు సుభిక్షంగా ఉంటే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి రామన్న తిరుపతిరెడ్డి, సర్పంచ్ మోపూరి లక్ష్మి, వైసీపీ నాయకులు నాగూర్‌యాదవ్, జార్జ్ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ తాతపూడి దేవసాయం, సింగిల్ విండో అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు పొల్లా సుబ్రహ్మణ్యం, కుప్పనబోయిన వెంకటరామయ్య, కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, మేడం ఆదిరెడ్డి, కర్నాటి వెంకటేశ్వర్లు, ఆవుల నారాయణరెడ్డి, సురపరెడ్డి ఆదిరెడ్డి, మోపూరి కోటేశ్వరరావు, గంజి రవీంద్రారెడ్డి, సర్పంచ్ తాతపూడి సురేష్, తాతపూడి నాని గ్రామ ప్రజలు, కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి
శుక్రవారం 11 ఆగష్టు 2023

వీరుల త్యాగాలను స్మరించుకుందాం

ఎపి శాప్ నెట్ ఛైర్మన్ బాచిన కృష్ణ చైతన్య

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

గుంటుపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మేర మిట్టి మేర దేశ్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మాదాల కృష్ణకుమారి శివన్నారాయణ, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సరళ కుమారి, ఎంపీడీవో సిహెచ్ కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేజీబీవీ విద్యార్థినీల దేశభక్తి గీతాలు, నృత్యాల ప్రదర్శన అందర్నీ ఆకర్షించాయి. తొలుత జండా వందనం, మొక్కలు నాటడం, శిలాఫలకం ఆవిష్కరణ చేసి అమరులకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎపి శాప్ నెట్ ఛైర్మన్ బాచిన కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రజలకు స్వేచ్ఛ, స్వతంత్ర్యం కల్పించిన స్వతంత్ర సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని తెలిపారు. అనంతరం వివిధ శాఖలో పనిచేస్తున్న వారిని

ప్రశంసా పత్రం అందజేస్తున్న కృష్ణచైతన్య

శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతల అంజలి శ్రీనివాస్, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, వైస్ ఎంపీపీ ఇప్పుల వెంకట సుబ్బారెడ్డి, తహశీల్దారు రవిబాబు, మద్దినీడి అశోక్ బాబు పాల్గొన్నారు. బల్లికురవలో జరిగిన ఆజాదీకా అమృత మహోత్సవ్ కార్యక్రమంలో సర్పంచ్ పందిరి అంజిబాబు, పంచాయతీరాజ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

కొల్లూరు : మండలంలోని తోకలవానిపాలెంలో నా భూమి నా దేశం నా మట్టి కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ర్యాలీ, శిలాఫలకం ఆవిష్కరణ, ప్రతిజ్ఞ, మొక్కల నాటడం కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ ఏ శ్రీనివాసరావు, సర్పంచ్ టీ కృష్ణమోహన్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులను స్మరించుకునేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో స్మారక స్తూపాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో మెలగాలని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఇజిఎస్ అధికారి కిషన్, కార్యదర్శులు షరీఫ్, సాయి పాల్గొన్నారు.

కారంచేడు : దగ్గుబాడు, పోతినివారిపాలెం గ్రామాలలో ఆజాదీ కా అమృత్ మహోత్సవం కార్యక్రమం గురువారం నిర్వహించారు. వీరుల త్యాగాలకు గుర్తుగా శిలాఫలకం ఆవిష్కరించి ర్యాలీ చేశారు. జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రవీంద్రనాథ్ ఠాగూర్, పోతిని శ్రీనివాసరావు, దగ్గుబాడు ఉపసర్పంచ్ బాలినేని శివరామకృష్ణ, కార్యదర్శి జోత్స్న, స్పెషల్ ఆఫీసర్లు రామారావు, రామచంద్రుడు పాల్గొన్నారు.

శిలాఫలకం వద్ద తహశీల్దారు శ్రీనివాసరావు

జగనన్న కాలనీల్లో సౌకర్యాలు కల్పించాలి

చుండూరు : మండలంలోని అంబేద్కర్ నగర్‌లో లబ్ధిదారులకు కేటాయించిన స్థలాల్లో గృహ నిర్మాణాలు చేపట్టాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారు. అయితే ఇళ్ల నిర్మించుకోవడానికి అక్కడ సౌకర్యవంతంగా లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ తీసుకెళ్లేందుకు వాహనాలు వెళ్లడానికి అక్కడ రోడ్లు లేవు. నీటి వసతి లేదు. స్థలాల పక్కనే ఉన్న చెరువు నిండుగా ఉండటంతో స్థలాలు మునిగిపోతున్నాయి. అధికారులు జోక్యం చేసుకుని సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

చుండూరు : అంబేద్కర్ నగర్‌లో తాము అనేక సంవత్సరాలుగా నివశిస్తున్నామని, పంచాయతీ పరిధిలో ఉన్న రోడ్డు నిర్మాణం చేయాలని పంచాయితీ కార్యదర్శిని ఎన్నిసార్లు అడిగినా రోడ్లు వేయడంలేదని కాలనీ వాసులు చెబుతున్నారు. పిల్లలు, పెద్దవాళ్ల రాత్రి వేళల్లో బయటకు రాలంటే విషపురుగులతో భయమేస్తుందని తెలిపారు. వర్షాలు వచ్చినప్పుడు నడవటానికి కూడా ఇబ్బందిగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయించాలని నిర్వాసితులు కోరుతున్నారు.

వీరవల్లి సొంత నిధులతో రోడ్లకు మట్టి తోలిన దృశ్యం

సొంత నిధులతో రోడ్ల నిర్మాణం

రేపల్లె : గ్రామం అభివృది కోసం సొంత నిధులతో గ్రామంలో వీవరల్లి శివరామకృష్ణ అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్నారని సల్లూరుపాలెం గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని 6, 7వార్డుల్లోని ప్రజలకు రోడ్ల సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు నల్లూరుపాలెం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులైన ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి ఆయా వార్డుల్లో 8రోడ్లకు 20ట్రక్కులు బుసక, ఇటుక రాయి డస్ట్ తోలించి తాత్కాలిక నిర్మాణం చేపట్టారని అన్నారు. వర్షాకాలంలో రోడ్ల సౌకర్యం లేక పిల్లలు, వృద్దులు నడవడానికి ఇబ్బంది పడే వారమని తెలిపారు. తమ సమస్య అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోలేదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

13న ఉచిత వైద్య శిబిరం

పంగులూరు : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 13న ఆదివారం పంగులూరులోని రోటరీ భవన్ వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు హనుమంతరావు, క్యాంపు కన్వీనర్ చిలుకూరి వీరరాఘవయ్య గురువారం తెలిపారు. పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

12న ఫ్యాప్టో ధర్నా

బాపట్ల రూరల్ : ఈనెల 12న ఫ్యాప్టో ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు జరుగనున్నట్లు ఫ్యాప్టో ఛైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల జెఎసి బాపట్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద సామూహిక నిరసన జరుగుతుందని తెలిపారు. ఇటీవల పదోన్నతులు, బదిలీలు పొందిన 50వేల మంది టీచర్లకు 2నెలలుగా జీతం ఇవ్వలేదని తెలిపారు. జీఓ 117రద్దుచేసి, పాఠశాలల విలీనం ఆపాలని కోరారు. సీపిఎస్ రద్దు చేయాలన్నారు. జిల్లాలోని టీచర్స్ అందరూ ధర్నాకు హాజరు కావాలని కోరారు.ద

కోనేటిపురంలో 2 నామినేషన్లు

భట్టిప్రోలు : గ్రామంలో ఖాళీ అయిన 1, 5వార్డులకు మంగళవారం రెండు నామినేషన్లు మాత్రమే దాఖలైనట్లు ఎన్నికల అధికారి ఊహ రాణీ తెలిపారు. 1వ వార్డుకు తాతా అంకమ్మ, 5వ వార్డుకు పడమట వెంకటేశ్వరరావు మాత్రమే నామినేషన్లు వేసినట్లు పేర్కొన్నారు. 19న ఎన్నికలు జరుగుతాయని, అదే రోజు లెక్కింపు ఉంటుందన్నారు. పోటీ లేకపోతే 14న గెలుపు ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర్ల వెంకటేశ్వరమ్మ, ఎంపిటిసి ఎం ఉషారాణి, కార్యదర్శి టి అనురాధ, వెంకటేశ్వరరావు ఉన్నారు.

మొక్కలు నాటాలి

ఇంకొల్లు రూరల్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపిడిఓ రాజ్యలక్ష్మి కోరారు. మేరా దేశ్, మేరా భూమి కార్యక్రమాన్ని ఇడుపులపాడు, ఇంకొల్లు, వంకాయలపాడు, సుబ్బారెడ్డిపాలెం, పూసపాడు గ్రామాలలో నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రమేష్, ఇఓ పిఆర్‌డి ఎ శ్రీనివాసరావు, మెడికల్ ఆఫీసర్ ఎం ఎమీమ, డాక్టర్ అంజలి, సిహెచ్‌ఓ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కాలనీ నీళ్లు పొలాలకు మళ్లింపు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

జగనన్న కాలనిలలో త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన బోర్లు కొందరికి వరంగా మారాయి. మండలంలోని కొనేటి పురంలో జగనన్న కాలానికి త్రాగునీటి కోసం సాగునీటి కాలువ కట్టపై బోర్లు వేసి మోటార్లు బిగించారు. గురువారం కాలానికి త్రాగునీరు విడుదల చేయకుండానే మోటారు సమీపంలోని రైతు తెల్లవారుజాము నుండి సాయంత్రం వరకు నీటిని పొలాలకు వినియోగించడం చర్చనీయాంశంగా మారింది. గ్రామస్థులు అదేమని అడిగితే తాను సర్పంచ్ శ్రీనివాసరావుకు చెప్పానని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పటం గమనార్హం. ప్రక్కనే పంట కాలువ ఉన్నప్పటికీ ఆయిల్ ఇంజన్ ఖర్చు అవుతుందని కాలనీ బోర్లు వాడుతున్నారు. అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకో లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తమకు పట్టనట్లుగా ఉన్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి టి అనురాధ మాట్లాడుతూ కాలనీ మోటారు నుండి రైతులు నీటిని వాడుకుంటున్న విషయం తన దృష్టికి రాలేదని, పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

తాగునీటిని పొలాలకు మళ్లింపు

ఎన్నికల విధానంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలోని రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు ప్రజాస్వామ్యం లో ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు కరస్పాండెంట్ అవర్ణ విద్యార్థి నాయకుని (ఎస్‌పీఎల్) ఎన్నికలు నిర్వహించారు. 8వ తరగతి విద్యార్థిని రీనా ఏంజెల్ పాఠశాల విద్యార్థి నాయకురాలిగా డిప్యె హెడ్ గర్ల్ - 8వ తరగతికి చెందిన శ్రీజ ఎన్నికైంది. బాలుర విభాగంలో హెడ్ బాయ్- గ్రేడ్ 9 ఉజ్వల్ డిప్యె హెడ్ బాయ్ - భరత్ ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికలను సాధారణ ఎన్నికల తరహాలో బ్యాలెట్లు, బ్యాలెట్ బాక్స్‌తో నిర్వహించారు. 3 నుండి 10వ తరగతి విద్యార్థుల అందరికీ ఓటు ఏ విధంగా వేయాలో నేర్పించారు. నచ్చిన అభ్యర్థిని ఏవిధంగా ఎన్నుకోవాలో వివరించారు. 100శాతం ఓట్లు చెల్లుబాటు కావడం విశేషం. భద్రత, పోలింగ్ ఏజెంట్లుగా విద్యార్థులు వ్యవహరించారు. ఎన్నికల సిబ్బందిగా ఉపాధ్యాయులు వ్యవహరించారు. నేటి విద్యార్థులే రేపటి నాయకులనే ఉద్దేశంతో ఆర్‌కెపిఎస్‌లో ఎన్నికలు నిర్వహించామని తెలిపారు. కార్యక్రమాన్ని డాక్టర్ కుర్ర మహేష్ పర్యవేక్షించారు.

ఎస్‌పిఎల్‌గా ఎన్నికైన విద్యార్థులు

నులి పురుగుల నివారణ మాత్రలు వాడాలి

ప్రజాశక్తి - బాపట్ల

స్థానిక గురుకుల పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని విజయమ్మ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలపై మూతలు ఉంచాలని అన్నారు. పోషకాహార లోపం వల్ల పిల్లలు అనారోగ్యానికి గురైతే రక్తహీనత, ఆకలి మందగించడం, నీరసం, ఆందోళన, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు, బరువు తగ్గడం వంటి లక్షణాలన్నీ కలిగి ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ భవానీ దేవి, జిల్లా టీకాల అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు, ఆర్‌బిఎస్‌కె నోడల్ ఆఫీసర్ డాక్టర్ సౌజన్య, ఫ్యామిలీ డాక్టర్ నోడల్, ఆఫీసర్ డాక్టర్ బ్రహ్మం పాల్గొన్నారు.

చీరాల : నులిపురుగుల నివారణ మాత్రలు విద్యార్థులకు తప్పనిసరిగా వేయాలని మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పేరాల ఎఆర్ఎం హైస్కూల్‌లో ఆయన గోడపత్రికలు, కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ బొనిగల జైసన్ బాబు, కమిషనర్ రామచంద్రారెడ్డి, హెచ్ఎం బి సాల్మన్, కౌన్సిలర్ మల్లెల లలితా రాజశేఖర్, డాక్టర్ మనీష్, స్వాతి కిరణ్, ప్రణయ్, యాకూబ్, ఉపాధ్యాయులు భానుచంద్ర, వెలుగొండా రెడ్డి, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

పోస్టర్‌ఆవిష్కరిస్తున్న చీరాల ఛైర్మన్ జంజనం

సంతమాగులూరు : స్థానిక ఎస్ కాలనీ పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఎంపీపీ ఎనుబర్ల ఎలమంద విద్యార్థులకు ఆల్బెండజాల్ టాబ్లెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ వేమవరపు కోటేశ్వరరావు, పాఠశాల హెచ్ఎం అనురాధ పాల్గొన్నారు.

బల్లికురవ రూరల్ : గుంటుపల్లి కెజిబివి విద్యార్థులకు పిహెచ్‌సి డాక్టర్ రమిజ్ అహమ్మద్ గురువారం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ కృష్ణ, వైద్య అధికారి భారతి, తహశీల్దారు రవిబాబు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సరళ కుమారి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. 8వేల మంది పిల్లలకు మాత్రలు పంపిణీ చేసినట్లు ఎంఇఓ రమేష్, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసరావు తెలిపారు.

కారంచేడు : స్వర్ణ గ్రామ పిహెచ్‌సి పరిధిలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం గురువారం నిర్వహించారు. 1120మందికి ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. మిగిలిన విద్యార్థులకు ఈ నెల 17న పంపిణీ చేయనున్నట్లు వైద్యాధికారి డాక్టర్ ఎం శాలిని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈ మీనా కుమారి, స్వర్ణ జెడ్‌పి హై స్కూల్ హెచ్ఎం ఎంవీ సుబ్బారావు, ల్యాబ్ టెక్నీషియన్ బి శంకర్ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : నులిపురుగుల నివారణ మందులను పిల్లలకు ఇవ్వాలని భట్టిప్రోలు గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి అన్నారు. గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. డాక్టర్ పద్మజ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : స్థానిక పిహెచ్‌సి పరిధిలోని పిల్లలకు నులిపురుగు నివారణ మాత్రలను ఎంపిపి బండారు అనూష రాజ్‌కుమార్ పంపిణీ చేశారు. 8020 మందికి పంపిణీ చేసినట్లు డాక్టర్ ఎం ఎమీమ తెలిపారు. కార్యకమంలో ఎంఇఓ సిహెచ్‌ఓ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో కార్మికుడు మృతి

మార్టూరు రూరల్ : గ్రానైట్ పరిశ్రమలో విద్యుత్ షాక్‌కు గురై కార్మికుడు మృతి చెందిన ఘటన రాజుపాలెం గ్రానైట్ పరిశ్రమల వద్ద గురువారం చోటుచేసుకుంది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన దయాసాగర్ (25) మార్టూరు సమీపంలోని ఓ గ్రానైట్ పరిశ్రమలో కార్మికునిగా పని చేస్తున్నాడని పోలీసులు తెలిపారు. బుధవారం అర్ధరాత్రి తర్వాత నైట్ డ్యూటీలో గ్రానైట్ ఫ్యాక్టరీకి వచ్చిన దయాసాగర్ మిషన్ ఆన్ చేసే క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై అక్కడి కక్కడే కుప్ప కూలి పోయాడని తెలిపారు. ప్రమాదాన్ని గుర్తించిన తోటి కార్మికులు అతనిని చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని తెలిపారు. సమాచారం అందుకున్న మార్టూరు ఎస్సై కోడూరి కమలాకర్ మృతదేహాన్ని మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు.

మృతి చెందిన కార్మికుడు

పేకాట స్థావరాలపై దాడి

కర్లపాలెం : మండలంలలోని యాజలి శివారులో పేకాట స్థావరాలపై ఎస్సై శివయ్య మెరుపు దాడి చేశారు. ఐదుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.6500 నగదను స్వాధీనం చేసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

శ్రద్ధతో చదివితే అత్యుత్తమ ఫలితాలు

ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

విద్యార్థులు శ్రద్ధతో చదువుకుంటే ఎంత కష్టమైన విద్యనైనా కూడా సులభంగా అర్థం చేసుకొని అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని గుంటూరు ప్రకాశం జిల్లాల పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని కొప్పెరపాడు జిల్లాపరిషత్ హైస్కూల్‌లో ఎన్ఎంఎంఎస్, ట్రిబుల్ ఐటిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని విద్యార్థులు విద్యలో అత్యుత్తమ ప్రతిభను కనపరుస్తున్నారని, రాబోవు విద్యా సంవత్సరంలో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కొప్పెరపాడు స్కూల్‌లో ఎన్ఎంఎంఎస్‌లో స్టేట్ రెండో ర్యాంక్ సాధించిన మాదాల హేమ స్రవంతిని ప్రత్యేకంగా అభినందించారు. సుమారు 65 వేల మంది పరీక్షలు రాయగా మారుమూల గ్రామం నుండి వచ్చి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచడం గొప్ప విషయమన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే విద్యార్థుల కషితో పాటు ఉపాధ్యాయుల అత్యున్నత బోధన ఎంతో అవసరమన్నారు. మండల పరిధిలోని వివిధ పాఠశాల నుండి ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులకు లక్ష్మణరావు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఒక్కొక్క విద్యార్థికి వెయ్యి రూపాయల చొప్పున నగదు బహుకరించారు. అనంతరం లక్ష్మణరావును ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. యుటిఎఫ్ బల్లికురవ మండల శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగోన్నతి సాధించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జడ వినయ్ కుమార్, అడుగుల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పాలపర్తి రామాంజనేయులు, బల్లికురవ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ధూళిపాళ్ళ శేషగిరి, చంటి శ్రీనివాసరెడ్డి, గాలం వీరాంజనేయులు, అజిత్ మోహన్, దాసరి వెంకటేశ్వర్లు, కొప్పురపాడు హైస్కూల్ హెచ్ఎం పురంశెట్టి శ్రీనివాసరావు, పేరెంట్ కమిటీ చైర్మన్ దమ్ము అంజయ్య పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు

కమిటీ అవసరం లేదా.?

- పాలకులు ఇష్టం వచ్చినట్లు చేస్తే సహించేది లేదు - డాక్టర్ అమృతపాణి

మాట్లాడుతున్న డాక్టర్ అమృతపాణి

ప్రజాశక్తి-చీరాల

పట్టణంలోని ముక్కోణం పార్క్ కూడలిలో నూతనంగా నిర్మిస్తున్న అంబేద్కర్ కాంస్య విగ్రహ నిర్మాణంలో కమిటీని ఏర్పాటు చేయకుండా పాలకులు వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరును సహించేది లేదని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అమృతపాణి అన్నారు. గురువారం అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనుల విషయంపై ఆయన మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. దళితులకు ఆరాధ్య దైవం అంబేద్కర్ అని దళితులు, అంబేద్కర్ వాదులు అధికంగా ఉన్న చీరాల ప్రాంతంలో ఎవరినీ సంప్రదించకుండా మున్సిపల్ పాలకులు, అధికారులు, ఒంటెద్దు పోకడతో ముక్కోణపు పార్కు సెంటర్లో అంబేద్కర్ విగ్రహాన్ని చెత్త బండిలో తరలించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. దళితులు అధికంగా ఉన్న చీరాల ప్రాంతంలో మాత్రం నిర్మాణ కమిటీని ఏర్పాటు చేయలేదన్నారు. కౌన్సిల్లో ఆమోదించి నిర్మాణానికి పూనుకున్నారు. కాంస్య విగ్రహం ఏర్పాటుకు మేము వ్యతిరేకం కాదని, కనీసం అంబేద్కర్‌వాదులతో, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ప్రజాసంఘాల నాయకులతో సంప్రదింపులు జరపలేదన్నారు. క్లాత్ మార్కెట్ వద్ద రోశయ్య విగ్రహ నిర్మాణానికి చైర్మన్ ఆ వర్గాలతో సమావేశం జరిపి కమిటీని వేశారని, అంబేద్కర్ విగ్రహ విషయంలో తమతో కనీసం సంప్రదింపులు జరపలేదని పేర్కొన్నారు. కాబట్టి విగ్రహ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి కమిటీని వేసిన తరువాత పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డిని సంప్రదించామని ప్రస్తుతం పనులు ఆపేస్తామని సానుకూలంగా స్పందించారని అన్నారు. కమిటీతో సంప్రదించకుండా నిర్మాణ పనులు చేయాలని చూస్తే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఆయన వెంట ప్రజావేదిక రాష్ట్రాధ్యక్షులు గుమ్మడి ఏసురత్నం, ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్, బహుజన సమాజ్ పార్టీ నాయకులు గొర్రెపాటి రవి, దుడ్డు భాస్కరరావు, శీలం వెంకటేశ్వర్లు, దుడ్డు విజయ్‌సుందర్, దామర్ల శ్రీకష్ణ, చిరంజీవి పాల్గొన్నారు.

నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం

నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే కరణం బలరాం

ప్రజాశక్తి-చీరాల

పట్టణంలోనే పాపరాజుతోటలో నిర్మాణం జరుగుతున్న అర్బన్ ప్రైమరీ హెల్త్‌సెంటర్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కరణం బలరామకష్ణమూర్తి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్లను సమన్వయం చేస్తూ నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం నిర్మాణ విషయంలో పలు సూచనలను ఆయన అధికారులకు తెలియజేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్స్ చీమకుర్తి బాలకష్ణ, గుంటూరు ప్రభాకరరావు, కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, మున్సిపల్ డిఇ ఐసయ్య, ఏఈ కట్టా రవి పాల్గొన్నారు.